క్లుప్తంగా

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ఫాగింగ్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ లక్ష్మీకాంతరెడ్డి

కల్లూరు: ప్రజలు ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కల్లూరు అర్బన్ 26వ వార్డు కార్పొరేటర్ లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. శుక్రవారం వార్డులో దోమలు వ్యాప్తి చెందకుండా చేపట్టిన ఫాగింగ్ పనులను ఆయన పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీల ప్రజలు పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వారికి అందించాలన్నారు. నాయకులు తిరుపాల్, భాస్కర్‌రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గాడిరూతమ్మ

కోడుమూరు రూరల్: ఏపీ పంచాయతీ రాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ 2024ను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ గాడి రూతమ్మ, సూపరింటెండెంట్ క్రిష్ణారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్, ఎంఈఓ వసంతలక్ష్మి, ఎంపీటీసీ చాముండేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ గోపాలక్రిష్ణ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కర్నూలు(సెంట్రల్): వెలుగులో పనిచేసే వీఓఏలకు మూడేళ్ల కాలపరిమితికి సర్క్యులర్‌ను రద్దు చేయాలని ఏపీ వెలుగు వీఓఏ యూనిమేటర్ యూనియన్ గౌరవాధ్యక్షుడు జె.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మిక, కర్షక భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వీఓఏలకు తక్షణమే హెచ్‌ఆర్ పాలసీని అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 10 లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. రాజకీయ వేధింపులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 30,31 తేదీల్లో విజయవాడలో జరిగే వీఓఏల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

బిల్కిస్ బానో విజయంపై హర్షం



మాట్లాడుతున్న పట్నం రాజేశ్వరి

కర్నూలు(అర్బన్): బిల్కిస్ బానో విజయం న్యాయ స్థానాలపై నమ్మకాన్ని మరింత పెంచిందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. శుక్రవారం స్థానిక బీ క్యాంప్‌లోని వేదిక కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బిల్కిస్ బానో విజయం పట్ల మిఠాయిలు పంపిణీ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు ప్రజా సంఘాల నాయకులు టి.శేషఫణి, ఖదీరుల్లా, భరత్‌కుమార్, డా.హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్యాయానికి గురైన మహిళలు నిరాశ చెందకుండా న్యాయ పోరాటం చేస్తే అంతిమంగా న్యాయం జరుగుతుందన్నారు. వేదిక కమిటీ సభ్యులందరు ఐకమత్యంగా శ్రమించి వేదికను మరింత బలోపేతం చేయాలన్నారు. మహిళలు ఆత్మగౌరవం, హక్కులకై నిరంతరం పోరాడాల్సిన పరిస్థితి ప్రస్తుత సమాజంపై ఉందన్నారు. కార్యక్రమంలో భారతమ్మ, హుసేన్ బీ, రాధ, ఈరమ్మ, ఆకుతోట పద్మావతి, కొమ్ము పెద్దక్క, ఈశ్వరమ్మ, ఖాసీంబీ, షేకూన్ బీ, వరలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి ధర్మరక్షానిధి సేకరణ



మాట్లాడుతున్న నందిరెడ్డిసాయిరెడ్డి

కర్నూలు(సెంట్రల్) : విశ్వ హిందు పరిషత్ కార్యకలాపాల నిర్వహణ కోసం ఫిబ్రవరి 1 నుంచి మార్చి 1వ తేదీ వరకు ధర్మరక్షానిధి సేకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. శుక్రవారం నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలోని భారతమాత మందిరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల నుంచి ఇష్టపూర్వకంగానే నిధిని సేకరించాలన్నారు. ఎవరినీ బలవంతం చేయొద్దని సూచించారు. జిల్లాలో 270 గ్రామాల్లో ధర్మ రక్షానిధి సేకరణకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భానుప్రకాష్, అధ్యక్షుడు గోరంట్ల పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- కోడుమూరు, పాణ్యం నియోజకవర్గాల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు
- ఆకట్టుకున్న మహనీయులు, స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలు



కల్లూరు జెడ్పీహైస్కూల్ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



గూడూరు మునిసిపల్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

గూడూరు/రూరల్: మువ్వన్నెల జెండా మురిసింది. గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం పాణ్యం, కోడుమూరు నియోజకవర్గాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. మహనీయులను స్మరించుకున్నారు. గూడూరు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. జాతీయ నాయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటరమణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాముడు, హైస్కూల్‌లో ఉపాధాయులు గణతంత్ర వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి స్థానిక దళిత నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● గూడూరు మండలం పెంచికలపాడు హైస్కూల్‌లో హెచ్‌ఎం సాయిలీల, సర్పంచు లతమ్మ, కె.నాగలాపురం సచివాలయంలో సర్పంచు నయోమి, పోలీసుస్టేషన్‌లో ఏఎస్‌ఐ ఫజుల్లాఖాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాలల్లో జాతీయ గీతాలు, నృత్య ప్రదర్శనతో విద్యార్థులు అలరించారు.

పాణ్యం: పాణ్యం మండలం కొండజుటూరు గ్రామంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జెడ్పీటీసీ సద్దల సరళమ్మ, సర్పంచ్ సద్దల సుజిత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు సద్దల సూర్య నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్య్రం తీసుకొచ్చిన మహనీయులను ఎప్పటికీ మరువకూడదన్నారు. ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడల్లో నడవాలన్నారు.

● ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ ఉసేన్‌బీ జెండాను ఎగరవేశారు. వైస్ ఎంపీపీలు వెంకటేశ్వర్లు, పార్వతమ్మ , ఎంపీడీఓ దస్తగిరి, కో–ఆప్షన్ సభ్యులు జాకీర్ పాల్గొన్నారు.

● పోలీసు సర్కిల్ కార్యాలయంలో ఏఎస్ బాష, పోలీసు స్టేషన్‌లో ఏఎస్‌ఐలు నరసిహులు, రఫీ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

కర్నూలు (న్యూటౌన్): ప్రతి ఒక్కరూ దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన స్వాతంత్ర సమర యోధుల అడుగుజాడల్లో నడవాలని కొత్తపేట యూసుఫ్ మసీదు ముతవల్లి సయ్యద్ ఖాలిద్ అన్నారు. నగరంలోని పాతబస్టాండ్ గడ్డా వీధిలోని మదరసా -ఆల్- ఫల్హాలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఖాజీ ముతహిర్ జునైద్ ఫసల్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు: మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ శివనాగప్రసాద్, పోలీసు స్టేషన్ వద్ద ఎస్‌ఐ రాజారెడ్డి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ జయవాణి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ సుధాకర్, సీఎల్ఆర్‌సీ కార్యాలయం వద్ద ఏపీడీ లక్ష్మన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే స్థానిక విద్యా సంస్థల వద్ద ఆయా సంస్థల ప్రధానోపాధ్యాయులు, ప్రధానాచార్యులు పతాకావిష్కరణ గావించి, గణతంత్రయ దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

● **సాంకేతిక విద్యతో ఉజ్వల భవిష్యత్తు**

కల్లూరు: సాంకేతిక విద్యను అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డాక్టర్స్ కాలనీలోని సంస్కృతి పార్కు, విశ్రాంతి ఉద్యోగులు, మాజీ సైనికులు కార్యాలయాల దగ్గర నిర్వహించిన రిపబ్లిక్ డేలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దమన్నారు. కార్యక్రమంలో 35వ వార్డు కార్పొరేటర్ మాధురి, నాయకులు వీరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

● కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టీవీ రమేష్ బాబు, కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రమణమూర్తి, ఉలిందకొండ పోలీసు స్టేషన్‌లో ఇన్‌చార్జ్ ఎస్‌హెచ్‌ఓ (ట్రైనీ డీఎస్పీ) భావన జెండావిష్కరణ చేశారు.

గడివేముల: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, ఎంపీటీసీ మహేశ్వరరెడ్డి, గడివేముల గ్రామ సచివాలయం పంచాయతీ కార్యదర్శి తారకేశ్వరీ, ఉప సర్పంచ్ బాలచెన్ని జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ శైలజ, కస్తూరిబాలో స్పెషల్ అఫీసర్ రుబీనా మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. గని సచివాలయం వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో ఉప సర్పంచ్ శివానందరెడ్డి, బూజునూరు సచివాలయం వద్ద సర్పంచ్ రాములమ్మ, సచివాలయ ఆవరణలో గడిగరేవుల సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. రాజరాజేశ్వరీ స్కూల్‌లో కరస్పాండెంట్ రామేశ్వరరావు జాతీయజెండాను ఆవిష్కరించారు.

కోడుమూరు రూరల్: నియోజకవర్గంలో 75వ గణతంత్ర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కోడుమూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జయన్న, పోలీస్‌స్టేషన్‌లో సీఐ మన్సూరుద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ కృష్ణారెడ్డి, ఎంపీపీ గాడి రూతమ్మ, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈఓ అజయ్ భాస్కర్ గ్రామసర్పంచు భ్యాగరత్న జెండావిష్కరించారు.

విద్యార్థిని ప్రశంసించిన అమడగుంట్ల క్రిష్ణారెడ్డి

మండలంలోని అమడగుంట్ల హైస్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థి మహేష్ అండర్–17 కర్నూలు జిల్లా క్రికెట్ జట్టు తరఫున రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. శుక్రవారం జరిగిన గణతంత్ర వేడుకల్లో సీనియర్ వైఎస్సార్‌సీపీ నేత అమడగుంట్ల కృష్ణారెడ్డి చేతులమీదుగా హెచ్‌ఎం అనంతయ్య ఆ విద్యార్థికి ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేశారు. అంతకుముందు కృష్ణారెడ్డి స్కూల్‌లో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.

సి.బెళగల్ : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎస్‌ఐ మన్మథ్‌విజయ్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలన్నారు. తహసీల్దార్ కార్యాలయం దగ్గర గాంధీ విగ్రహానికి తహసీల్దార్ శేషఫణి, డీటీ కృష్ణమూర్తి, మండల సర్వేయర్ నాగభూషణం, పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయం దగ్గర ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సందీప్తో కలిసి ఎంపీపీ బొంతల మునెప్ప జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. వైకేపీ కార్యాలయం దగ్గర ఎంఎంఎస్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల, కేజీబీవీ పాఠశాలల్లో ప్రిన్సిపాల్ బలరాముడు, ఎస్ఓ జ్యోతి అధ్యక్షతన గణతంత్ర వేడుకలు జరిగాయి. కొత్తకోట జెడ్పీ హైస్కూల్లో క్రీడలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సర్పంచ్ శ్రీనివాసులు ప్రశంసా పత్రాలు అందజేశారు. సి.బెళగల్ గ్రామ సచివాలయం – 1లో సర్పంచ్ జెండా ఆవిష్కరణ చేశారు. చింతమానుపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ వంశీమోహన్, ఎస్సీ, బీసీ హాస్టల్‌లో వార్డెన్లు జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలు పంచారు.



పాణ్యం ఎంపీడీఓ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ ఉసేన్‌బీ



మాట్లాడుతున్న పాణ్యం జెడ్పీటీసీ సద్దల సరళమ్మ



మదరసాలో గణతంత్ర వేడుకల్లో విద్యార్థులు



పెంచికలపాడు హైస్కూల్లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం



కోడుమూరు తహసీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ జయన్న



ఓర్వకల్లులో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ శివనాగప్రసాద్



అమడగుంట్లలో విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నేత కృష్ణారెడ్డి



సి.బెళగల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో మాట్లాడుతున్న ఎంపీపీ బొంతల మునెప్ప



కొత్తకోట జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థికి ప్రశంస పత్రం అందజేస్తున్న సర్పంచ్ శ్రీనివాసులు



సి.బెళగల్ మండలం చింతమానుపల్లె గ్రామంలో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు

మోదీకి రైతులే బుద్ధి చెబుతారు

- ట్రాక్టర్ల ర్యాలీలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పి.రామచంద్రయ్య


కర్నూలు(సెంట్రల్) : రైతులను మోసం చేసిన మోదీకి వచ్చే ఎన్నికల్లో వారే తగిన బుద్ధి చెబుతారని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పి.రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి అన్నారు. మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసిన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రధాని మోదీ విఫలమయ్యారన్నారు. శుక్రవారం నగరంలోని సుందరయ్య సర్కిల్ నుంచి కలెక్టరేట్‌వరకు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సంఘాల నాయకులు ట్రాక్టర్లు, ఆటోలు, స్కూటర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా కేంద్రం ప్రభుత్వంలో చలనం లేదన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించడంలేదన్నారు. స్వామి నాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామన్న మోదీ పట్టించుకోవడంలేదన్నారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, జిల్లా కార్యదర్శులు జి.రామకృష్ణ, నాగేంద్రయ్య, ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు ఎస్.మునెప్ప, ఎండీ అంజిబాబు, ఐఎఫ్‌టీయూజిల్లా కార్యదర్శి భాస్కర్, నాయకులు చంద్రశేఖర్, వెంకటస్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ట్రాక్టర్‌పై మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి

మహిళా సంక్షేమానికి పెద్దపీట

కర్నూలు సిటీ: వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త డా.ఆదిమూలపు సతీష్, కుడా చైర్మెన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నగరపాలక సంస్థ పరిధిలోని 40వ వార్డులో కార్పొరేటర్ విక్రమ సింహా రెడ్డి అధ్యక్షతన డ్వాక్రా మహిళలతో వారు ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. ప్రతి పథకంలో వారికే పెద్దపీట వేసిందన్నారు. వైఎస్‌ఆర్ ఆసరా, వైఎస్‌ఆర్ చేయూత, అమ్మ ఒడి, వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ, స్త్రీనిధి ఇలా పలు పథకాలు అమలు చేస్తున్న జగనన్నకు అండగా నిలబడతామని పలువురు మహిళలు ఈసందర్భంగా పేర్కొన్నారు. 2024లో మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ మండలి సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, జిల్లా యువజన కార్యదర్శి గిరిప్రసాద్, రాము, మహేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలపు సతీష్

మహిళ అనుమానాస్పద మృతి

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని సిరాలదొడ్డి విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోని బావిలో శుక్రవారం అనుమాన్పద స్థితిలో మహిళ మృతదేహం బయటపడింది. వివరాలు.. పట్టణంలోని పెద్దకమేలా ప్రాంతంలో వడ్డె శివకృష్ణ, పద్మావతి దంపతులు నివాసముంటున్నారు. ఉదయం పద్మావతి (31) ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లింది. తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు తెలిసిన వారి ఇళ్లలో విచారించగా ఆచూకీ తెలియలేదు. సాయంత్రం సిరాలదొడ్డి సబ్‌స్టేషన్ సమీపంలోని వ్యవసాయ బావిలో మృతదేహాన్ని గమనించిన రైతులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆమె భర్త శివకృష్ణ రూరల్ పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్‌ఐ శరత్‌కుమార్ ఘటనా స్థలానికి వెళ్లి బావి నుంచి మృతదేహాన్ని బయటకు తీయించారు. ఆమె మృతికి కారణాలు తెలియలేదని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న రూరల్ ఎస్‌ఐ శరత్‌కుమార్‌రెడ్డి

నేడు వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం

కోడుమూరు రూరల్: స్థానిక శ్రీస్నేహ వినాయక కల్యాణ మండపంలో శనివారం వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం ఉంటుందని జెడ్పీటీసీ సభ్యులు రఘునాథ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. త్వరలో అనంతపురంలో నిర్వహించనున్న సిద్ధం సభపై సన్నాహక సమావేశం ఉంటుందన్నారు. కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ హాజరవుతారన్నారు. కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు మండలాలకు చెందిన జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు, కో–ఆర్డినేటర్లు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు మండల సమావేశం

గడివేముల: మండల కేంద్ర గడివేములలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప తెలిపారు.సమావేశానికి వివిధశాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరుకావాలన్నారు. మండల మీట్‌కు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు.

నేడు తండాలో గడప గడపకు మన ప్రభుత్వం

ఓర్వకల్లు: కాల్వ గ్రామ సచివాలయం–2 పరిధిలో గల గుడుంబాయి తండాలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 8.30 గంటలకు సర్పంచు దీప్తి బాయి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు అధికారులు తెలిపారు.

31న తలనీలాల వేలంపాట

మద్దికెర: మండల పరిధిలోని పెరవలి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీరంగనాథ స్వామి దేవాలయంలో ఈ నెల 31వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు తలనీలాల వేలం పాట నిర్వహించనున్నట్లు ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ దస్తగిరిగౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 2025 ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఏడాది పాటు తలనీలాలు పోగుచేసుకునే హక్కుల కోసం వేలంపాట నిర్వహిస్తామని పాటదారులు లక్ష రూపాయలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు.

స్నేహితురాలి చికిత్సకు ఆర్థిక సాయం

తుగ్గలి: 'ఆపదలో అవసరాన్ని.. బాధల్లో మనసును తెలుసుకొని సహాయపడే వాళ్లే నిజమైన స్నేహితులు' ఈ మాటలు కొందరు మిత్రులు అక్షర సత్యం చేశారు. 1996–2001 మధ్యలో జొన్నగిరి జెడ్పీహెచ్‌ఎస్‌లో కలిసి మెలిసి చదువుకున్నారు. వారిలో పీ.కొత్తూరుకు చెందిన వరలక్ష్మి కిడ్నీ వ్యాధికి గురై వైద్యం పొందుతోంది. విషయం నాడు చదువుకున్న మిత్రులకు తెలిసింది. వెంటనే స్పందించి తమ వంతుగా రూ.25 వేలు పోగుచేసి శుక్రవారం మిత్రురాలికి అందజేశారు. దేవుడి దయతో త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.

క్రీడల్లో రాణించాలి



బంతిని కొడుతూ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

కర్నూలు (టౌన్): నేటి యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్టీబీసీ కళాశాల క్రీడా మైదానంలో దేవనగర్ యూత్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఈ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని దేవనగర్ యూత్ క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఇందులో భాగంగా స్కూల్ గేమ్స్, ఏపీ సీఎం కప్, ఆడుదాం ఆంధ్ర పేరుతో వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షురాలు సిత్రా సత్యనారాయణమ్మ, పార్టీ నాయకులు గడ్డం రామకృష్ణ, రంగరాజు, నాగలక్ష్మి, రాఘవేంద్ర, శ్రీకాంత్, రసూల్, మురళీమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి...

నగరంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ చెప్పారు. శుక్రవారం సాయంత్రం 9వ వార్డు గాజుల వీధిలో జరుగుతున్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. తన హయాంలో నగరంలో రూ.720 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతుండటం సంతోషంగా ఉందన్నారు.ఈ నాలుగున్నరేళ్ల ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుల్లమ్మ, పార్టీ నాయకులు నవీన్, నౌషద్, యూసుఫ్, సలీం, నజీమా పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

నగరంలో దోమలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం 6వ వార్డులో నిర్వహించిన ఫాగింగ్ డ్రైవ్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నీలోఫర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉస్తాద్ మహబూబ్ అలీ, హకీం తదితరులు పాల్గొన్నారు.

ఉరుసు ప్రారంభం

పత్తికొండ రూరల్: పత్తికొండ–ఆదోని రోడ్డులో కొలువైన సయ్యద్ షా ఆలీ అక్బర్ ఖాద్రి, సయ్యద్ షా అబ్దుల్ హమీద్ ఖాద్రి స్వాముల వారికి శుక్రవారం గంధం సమర్పణ చేసి ఉరుసు ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఏటా నిర్వహించే స్వామివారి ఉరుసు మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శనివారం ఉరుసు మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారుమని, ఆదివారం ఫతేహాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా గంధం ఉత్సవం

తుగ్గలి: మండల పరిధిలోని పెండేకల్లులో కాశీంస్వామి ఉరుసులో భాగంగా శుక్రవారం గంధం ఉత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామం నుంచి గంధాన్ని మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు.